క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి కృషి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దస్తురాబాద్: రాష్ట్రప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మండలంలోని మున్యాల, భూత్కూర్ పంచాయతీల్లో బుధవారం గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎంపీపీ సింగరి కిషన్, జెడ్పీటీసీ శారద, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్యయాదవ్, సర్పంచులు సురేష్ నాయక్, భూమేష్, పోసవ్వ, నాయకులు శ్రీనివాస్, రాజలింగం, గోపి, సత్యం, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేస్తా

ఖానాపూర్: సత్తనపల్లిలో బుధవారం సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రేఖానాయక్ పాల్గొని పూజలు చేశారు. జగదాంబ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున రూ.20 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను నాయకులు సన్మానించారు. ఎంపీపీ మోహిద్, నాయకులు సీర్ల విజయ్, ఇబ్రహం నాయక్, లక్ష్మణ్‌నాయక్, దామెర శ్రీనివాస్, అల్లీ మల్లేశ్, పత్రి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఉర్సు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ఈద్గామ్ చౌరస్తాలో ఉన్న హజరత్ మహమ్మద్ అబ్దుల్ అజీజ్ బాబా(వడూరు బాబా) ఉర్సు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా గంధం శోభాయాత్రను నిర్వహించి, అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పాల్గొన్నారు.

పట్టణ సీఐగా శ్రీను బాధ్యతల స్వీకరణ



భైంసాటౌన్: భైంసా పట్టణ నూతన సీఐగా ఎల్.శ్రీను బుధవారం బాధ్యతలు చేపట్టారు. మల్టీజోన్ 1 బదిలీల్లో భాగంగా ఆయన్ను భైంసాకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన భైంసాకు చేరుకోగా, సీఐ ప్రవీణ్‌కుమార్‌తోపాటు ఎస్సైలు, కానిస్టేబుళ్లు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం నూతన సీఐగా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా చిన్నయ్య



చిన్నయ్య

కడెం: కడెం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా చిన్నయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన గజనన్ అనారోగ్యంతో సెలవులో ఉన్నారు. దీంతో డిప్యూటీ తహసీల్దార్ చిన్నయ్యకు ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: తెలంగాణ ఏర్పడ్డాక ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. పట్టణంలోని వెంకటాపూర్‌లో శ్రీ మహాదేవ మందిరానికి రూ.25 లక్షల నిధులతో నిర్మించే ఆలయ ప్రహరీ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ శ్రీకాంత్, కాళేశ్వరం డైరెక్టర్ కొరిపెల్లి దేవేందర్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలు తొలగింపు



తోపుడు బండ్లను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలో రోడ్డుపై ఇరువైపులా ఉన్న దుకాణాలను బుధవారం ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ ఎస్సైలు దేవేందర్, రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణ సీఐ మల్లేశ్ ఆదేశాల మేరకు దుకాణాలను తొలగించినట్లు తెలిపారు.

శివరాత్రికి.. సిరాల చూసొద్దాం రండి



ఆలయం పక్కన ఉన్న మర్రిచెట్టు



సిరాలలోని జోడుశివలింగాల ఆలయం

- గుట్టపైన ఇనుపరాళ్లు
- గుట్టపై వెలసిన జోడు శివలింగాలు

భైంసారూరల్: మండలంలోని సిరాల గ్రామంలో ఇనుపరాళ్ల గుట్టపై ప్రసిద్ధి చెందిన హరిహర ఆలయం కనిపిస్తోంది. ఎక్కడా లేని విధంగా రెండు శివలింగాలు ఇక్కడ ఉన్నాయి. హరిహరాదులే జోడు లింగాలుగా వెలిశారని పురాణాలు చెబుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాల్లో బోనాలతో ఇక్కడికి వచ్చి పూజలు చేస్తుంటారు. శివరాత్రి, ఉగాది పర్వదినాల్లో వేల సంఖ్యలో భక్తులు వస్తారు. ఇప్పటికే ఆలయం వద్ద సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత వారం రోజులుగా ఈ ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నారు. శనివారం శివరాత్రి వేడుకలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆలయానికి భక్తుల సంఖ్య పెరిగింది. పర్వదినం రోజున పెద్దసంఖ్యలో భక్తులు ఇక్కడికి రానున్నారు. ప్రతిఏటా శ్రావణమాసంతోపాటు ఇతర పర్వదినాల్లో భక్తుల సంఖ్య ఇక్కడ ఎక్కువగానే కనిపిస్తోంది. పర్వదినాల్లో ఇక్కడికి వచ్చే భక్తులు దర్శనం చేసుకున్న తర్వాత ఇనుపరాళ్ల గుట్టను, గుహలను చూసేందుకు ఎక్కువగా ఇష్టపడుతారు. గుట్ట పక్కనే నైజాం కాలంలో నిర్మించిన చెరువును చూసేందుకు కూడా ఎక్కువగా ఆసక్తి చూపుతారు.

గుట్టచుట్టూ గుహలే..

ఇనుపరాళ్ల గుట్టపై చుట్టూరా గుహలున్నాయి. ఈ సొరంగ మార్గాలు రాజులకాలంలో నిర్మించినట్లు పెద్దలు చెబుతారు. సిరాల గుట్టపై ఆలయం పక్కనే ఉన్న గుహలో అప్పట్లో ఎక్కువ మేకలు వదిలితే బాసర గోదావరి సమీపంలోని గుహలో కనిపించాయని ఇప్పటికి చెబుతారు. రానురాను వీటిపై అశ్రద్ధ చేయడంతో ప్రస్తుతం గుహల్లో పిచ్చిమొక్కలు మొలకెత్తాయి.

ఏళ్లనాటి మర్రిచెట్టు

ఎడ్లబండ్లపై, ద్విచక్రవాహనాలపై ఇక్కడికి చేరుకున్నవారు గుట్ట ఎక్కే ప్రాంతంలో ఉన్న మర్రిచెట్టు నీడలో సేదతీరుతారు. టెంటు అవసరం లేకుండా 600 మంది ఒకేసారి సేదతీరేలా నీడను ఇచ్చే మర్రిచెట్టు వద్ద ఆగుతారు. ఏళ్లనాటి మర్రిచెట్టు ఊడలు సైతం భూమిలో చొచ్చుకుపోయాయి. ఎటుచూసినా మర్రిచెట్టు ఊడలే కనిపిస్తాయి.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



లోకేశ్వరంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ వీణా

లోకేశ్వరం: రైతులకు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని భైంసా ఏడీఏ వీణా అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎరువులు, భారతి ఆర్గనిక్ ఫర్టిలైజర్ దుకాణాలు, రైతుసేవా కేంద్రంల్లో నిర్వహించే రికార్డులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ప్రతి ఎరువుల షాపుల్లో రూ.270కు యూరియాను రైతులకు విక్రయించాలన్నారు. ఫర్టిలైజర్ షాపుల్లో విక్రయించే మందులకు రశీదులు ఇవ్వాలన్నారు. ఏవోలు గణేశ్, నాగరాజు తదితరలు ఉన్నారు.

ముధోల్: అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని భైంసా ఏడీఏ వీణా, ఏవోలు నాగరాజు, అజ్మీర భాస్కర్ పేర్కొన్నారు. ఏఈవో గణేశ్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం ఫర్టిలైజర్ దుకాణాన్ని ఏవో జాదవ్ సాయికిరణ్ తనిఖీ చేశారు. పెస్టిసైడ్, ఫర్టిలైజర్ స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు.

తర్లపాడ్‌లో వెలిసిన అగ్గిమల్లన్న



విగ్రహం వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో బుధవారం అగ్గిమల్లన్న దేవుని విగ్రహం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి పొల్త్రీఫారం సమీపంలోని భూమిలో విగ్రహాన్ని చూసిన పల్లపు ఎల్లవ్వ గ్రామస్తులకు తెలియజేసింది. వారంతా అక్కడికి వెళ్లి చూడగా, పరిశీలించిన ఒగ్గు కళాకారులు అగ్గిమల్లన్న దేవుడిగా తెలిపారు. గ్రామస్తులు విగ్రహాన్ని నిటారుగా సరిచేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ గ్రామంలో మల్లన్న దేవుడు వెలుగుచూడడం శుభసూచకమన్నారు. అందరితో చర్చించి అవసరమైతే ఆలయం నిర్మిస్తామని తెలిపారు. గ్రామస్తులు పెద్ది నర్సయ్య, గుండెటి గంగారాజం, గాండ్ల శ్రీనివాస్, గోపు రత్నం, రామిడి మహేశ్, పెద్ది మల్లేశ్, అంగిరేకుల నగేశ్, పెద్ది బీరయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి



కుభీర్‌లో సంత్ సేవాలాల్‌కు మొక్కుతున్న గిరిజనులు



కుంటాల: దౌనెల్లిలో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ

కుభీర్: లంబాడాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రంజని, కుభీర్, సిర్పెల్లి తదితర తండాల్లో ఆయన చిత్రపటాలకు గిరిజనులు పూలమాల వేసి నివాళులర్పించారు. రంజనితండాలో ఆయన చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు నృత్యాలు చేశారు. పురుషులు సంప్రదాయ తలపాగాలు ధరించి పాల్గొన్నారు. అనంతరం సేవాలాల్ విగ్రహం వద్ద పూజలు చేశారు. సర్పంచ్ రంగారావ్, మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, నాయకులు రాథోడ్ గులాబ్, హరిలాల్, డాక్టర్ శివరాం, దిలీప్, శివరాం, గజ్జు ఉన్నారు.

కుంటాల: దౌనెల్లిలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, సర్పంచ్ హైమ్మద్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, తండావాసులు జాదవ్ సతీశ్, రాథోడ్ సంతోష్, చావాన్ భీంరావు, నరేందర్, గ్రామపెద్దలు భూషణ్, రాధాకృష్ణ, రాజు, సంటిన్న పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: సేవాలాల్ జీవితం భావితరాలకు ఆదర్శమని డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి పేర్కొన్నారు. ఆయన జయంతిని మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు జమాల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పోశెట్టి, తాంద్ర ఎంపీటీసీ శరణ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ మౌర్య, ప్రధాన కార్యదర్శి సజన్, సంపత్, సాయికుమార్ పాల్గొన్నారు.

మామడ: మండలంలోని మినీ గురుకులంలో సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకారం అందించాలి

- ఎంపీపీ అడ్వాల పద్మ



మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

లక్ష్మణచాంద: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని ఎంపీపీ అడ్వాల పద్మ పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర మంత్రి ఐకేరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని అన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సర్పంచులు, ఎంపీటీసీలు తమ గ్రామాల్లోని సమస్యలను సభా దృష్టికి తీసుకువచ్చారు. ముందుగా ఏవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని 8250 మంది రైతులకు రైతుబంధు కింద ఈ యాసంగిలో రూ.8 కోట్ల 6 లక్షలు వారి ఖాతాల్లో జమ అయిందన్నారు. 20 మందికి రైతుబీమా కింద రూ. కోటి అందించినట్లు తెలిపారు. ఆయిల్‌పాం సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. మండలంలో ఇప్పటివరకు 155 ఎకరాల్లో ఈ పంట సాగవుతుందన్నారు. 315 ఎకరాలకు గాను డీడీ చెల్లించి ఈ వానాకాలంలో మొక్కలు నాటేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. లక్ష్మణచాంద, సోన్ మండలాల భూములు ఆయిల్‌పాం సాగుకు అనుకూలంగా ఉన్నాయన్నారు.

- ఉపాధి కూలీల హాజరు ఎన్ఎంఎంలో నేరుగా వేస్తున్నట్లు ఏపీవో ప్రమీల అన్నారు. మండలానికి మొత్తం రూ.15 కోట్ల టార్గెట్ ఉందని, ఇందులో 40 శాతం మెటీరియల్ పేమెంట్ ఉంటుందన్నారు.
- గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం కింద ఇందులో భాగంగా మండలంలో 30 యూనిట్లకు సోలార్ యూనిట్లకు మంజూరు ఉందని ఏపీవో వాణిశ్రీ అన్నారు. డ్వాక్రా సంఘంలో సభ్యురాలై ఉండి స్త్రీనిధి కింద తీసుకున్న రుణంలో 50 శాతం తిరిగి చెల్లించిన సభ్యులు దీనికి అర్హులన్నారు.
- మండలకేంద్రంతోపాటు చామన్‌పెల్లి, తిర్పెల్లి తదితర గ్రామాల్లో రోడ్డు పక్కనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సర్పంచులు కోరగా ఏఈ మహేశ్ సానుకూలంగా స్పందించారు.
- మిషన్ భగీరథ ద్వారా పార్‌పెల్లి సక్రమంగా నీళ్లు రావడం లేదని సర్పంచ్ రాజేందర్ సభాదృష్టికి తీసుకురాగా, వెంటనే నీళ్లు సరఫరా అయ్యేలా చర్యలు చేపడుతామని ఏఈ క్రాంతికుమార్ తెలిపారు. సమావేశంలో ఎంపీపీ అడ్వాల పద్మ, ఎంపీడీవో మోహన్, డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్, సర్పంచులు, ఎంపీటీసీలు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు వేతనం చెల్లించాలి

ఖానాపూర్: పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రలకు ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని పశుమిత్ర యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లావణ్య అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2500 పశుమిత్రలు ఎనిమిదేళ్లుగా సేవలు అందిస్తున్నారని అన్నారు. రాత్రనక, పగలనక పనిచేస్తున్న తమతో వెట్టిచాకిరీ చేయించడం సరికాదన్నారు. మండల అధ్యక్షురాలు సుమలత, కార్యదర్శులు అనురాధ, లలిత ఉన్నారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

భైంసాటౌన్: బైక్ అదుపు తప్పి ఇద్దరు యువకులు తీవ్రగాయాలపాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఏపీనగర్‌కు చెందిన శ్రీకాంత్, సాయి బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై నిర్మల్ వైపు వెళ్తుండగా పార్డి(బి)బైపాస్ వెళ్లే దారి సమీపంలో బైక్ అదుపు తప్పి కిందపడ్డారు. ఘటనలో సాయికి ముఖం భాగంలో తీవ్రంగా శ్రీకాంత్‌కు స్వల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను ఏరియా ఆస్పత్రికి తరలించారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



తాంద్రలో మాట్లాడుతున్న రావుల రాంనాథ్

ఖానాపూర్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ ఆరోపించారు. మండలంలోని తర్లపాడ్ గ్రామంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి పెద్ది రమేశ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన బీజేపీ స్ట్రీట్‌కార్నర్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దళితులను అన్నిరంగాల్లో మోసం చేసిన కేసీఆర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండోసారి అధికారంలో వచ్చిన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించలేదన్నారు. రైతులకు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. కేంద్రప్రభుత్వ నిధులతో పట్టణం, గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పడాల రాజశేఖర్, టీకు ప్రకాశ్, ఎనగందుల రవి, మేకల వెంకటేశ్, గంగారెడ్డి, సోమ విజయ్, పెద్ది నర్సయ్య, బల్యాల మహేందర్, పాలంపెల్లి చిన్నభీమన్న, గుండెటి హన్మంతు పాల్గొన్నారు.

మామడ: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని పార్టీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ అన్నారు. మండలంలోని తాంద్ర గ్రామంలో బుధవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్లు, గిరిజన బంధు, పోడు భూములకు పట్టాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని అన్నారు. నాయకులు మల్లిఖార్జున్‌రెడ్డి,నాయుడు మురళీ తదితరులు ఉన్నారు.



కల్యాణ తంతు ప్రక్రియ నిర్వహిస్తున్న పండితులు



కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు

కల్యాణం కమనీయం

నిర్మల్‌రూరల్: మండలంలోని చిట్యాల గ్రామంలో బుధవారం శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిగింది. ముందుగా ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి తీసుకువచ్చారు. పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణతంతు ప్రక్రియ జరిపించారు. వీక్షించేందుకు నిర్మల్ నుంచే కాక చిట్యాల, సిర్గాపూర్, తల్వేద గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.

సంక్షిప్త వార్తలు

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

కుంటాల: మండలంలోని ఓలా శ్రీశ్రీశ్రీ విఠలేశ్వర-రుక్మాబాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం శాంతి పఠనం, 108 శత కలశ స్నాపనం, హారతి, మంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలను వేద పండితుడు భగవన్ జోషి మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, శివకుమార్, సర్పంచ్ కనీస్‌ఫాతిమా, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ అన్నపూర్ణ, కార్యదర్శి సుమన్, భక్తులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమిపూజ

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ గ్రామంలో బుధవారం కుమ్మరి సంఘ భవన నిర్మాణం కోసం మాజీ జెడ్పీచైర్మన్ శ్యాంసుందర్ భూమిపూజ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి చైర్మన్ లింగన్న, నాయకులు భోజన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శ్యాంసుందర్, మండల ప్రధాన కార్యదర్శి భోజారెడ్డి, వీడీసీ చైర్మన్ చిన్నభోజారెడ్డి, రేషన్‌డీలర్ శంకర్‌గౌడ్, కుమ్మరి సంఘం అధ్యక్షుడు అనిల్, నవీన్ ఉన్నారు.

కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

లోకేశ్వరం: కూలీలకు పెండింగ్ బిల్లులను వెంటనే చెలించాలని ఎంపీడీవో సల్మాన్‌రాజ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, గ్రామ కార్యదర్శులకు బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఉపాధిహామీ కూలీకి ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఏపీవో జగనాథ్, ఈసీ అనిల్ ఉన్నారు.

కొనసాగుతున్న అఖండ హరినామసప్తాహం

భైంసారూరల్: మండలంలోని సిరాల గ్రామంలోని శివాలయంలో అఖండహరినామ సప్తాహం కొనసాగుతోంది. శివరాత్రి సందర్భంగా గత నాలుగు రోజులుగా ఆలయంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కాకడహారతి, జ్ఞానేశ్వరి పారాయణం, గాత భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పంట పొలాలు సందర్శన

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు స్మార్ట్‌లివింగ్(సస్య భారత్) కార్యక్రమంలో భాగంగా పట్టణ శివారులోని పంట పొలాలను బుధవారం సందర్శించారు. రైతులను కలిసి అనేక విషయాలు తెలుసుకున్నారు. ×రైతే దేశానికి వెన్నుముక ×రైతే రాజు¤ అంటూ రైతు గొప్పతనాన్ని తెలియజేసే జానపద నృత్యాలను విద్యార్థులు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ జగతిరెడ్డి, పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

భైంసారూరల్: మండలంలోని దేగాం ప్రభుత్వ ఉన్న పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ శ్రీనివాస్ బుధవారం అల్పాహారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో సర్పంచ్‌తో వీటిని అందిస్తున్నట్లు హెచ్‌ఎం వినోద్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఆయుష్మాన్ భారత్ సద్వినియోగం చేసుకోండి

దస్తురాబాద్/నర్సాపూర్(జి): ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఎస్సీ నిర్వాహకులు వెంకటరమణ, సంతోష్ రామ్ కోరారు. దస్తురాబాద్ మండలంలోని గోడిసిర్యాల, నర్సాపూర్(జి) మండలంలో బుధవారం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా మేనేజర్ రమేశ్, సర్పంచ్ పోసవ్వ, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, ఉప సర్పంచ్ మాణిక్యరావ్, రామన్న పాల్గొన్నారు.

నామినీ వివరాల సేకరణ

నర్సాపూర్(జి): తిమ్మాపూర్(జి) గ్రామానికి చెందిన రైతు సోన్న సుభాష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఏఈవో చంద్యాల గణేశ్ బుధవారం రైతుబీమా కోసం నామినీ వివరాలను సేకరించారు.

టేకు చెట్లు నరికినవారిపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్‌టౌన్: మామడ మండలం దిమ్మదుర్తి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో టేకు చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. దిమ్మదుర్తి మెయిన్ రోడ్డుకు దగ్గరలో దాదాపు రూ.25 లక్షల విలువైన టేకు చెట్లు అక్రమంగా నరికివేశారని తెలిపారు. దీనిపై విచారణ జరిపించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

నాయకులు జమాల్, పోశెట్టి, ఎంపీటీసీ శరణ్య పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ఖానాపూర్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వెంచర్లపై కథనాన్ని వెలుగులోకి తెచ్చిన జర్నలిస్ట్‌పై దాడి చేసిన ఇచ్చోడ ఎంపీపీ ప్రీతం రెడ్డి, అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూఎఫ్(తెలంగాణ ఉద్యమకారుల ఫెడరేషన్) రాష్ట్ర కమిటీ సభ్యుడు రహీం డిమాండ్ చేశారు.

కంటి వెలుగు పరిశీలన

కుంటాల: ఓలా గ్రామంలో బుధవారం కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీడీవో దేవేందర్ రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ కనీష్ ఫాతిమా, కార్యదర్శి సుమన్, వార్డ్ మెంబర్ యూనుస్ ఉన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

ఖానాపూర్: బీర్నంది పంచాయతీ పరిధిలో గల రంగపేటలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ సువర్ణ ప్రారంభించారు. డాక్టర్ శివ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బీసీ గురుకులాల్లో పనివేళలు మార్చాలి

ఖానాపూర్: బీసీ గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయుల పనివేళలు మార్చాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దాసరి శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తోందన్నారు. ప్రిన్సిపాల్ విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

తానూరు: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై విక్రమ్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భైంసా-హిప్నెల్లి గ్రామం ఎక్స్ రోడ్డు వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు.

నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

తానూరు: హరితహారంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో 50 మంది ఉపాధి కూలీలకు మించకుండా పనులు కల్పించాలన్నారు. కూలీల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించి జాబ్‌కార్డులు అందించాలన్నారు. జాబ్‌కార్డులు ఉన్న కూలీలు కేవైసీ చేసేలా చూడాలని సూచించారు. గ్రామాల్లో మురుగుకాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా చూడాలని సూచించారు. ఎంపీవో మోహన్ సింగ్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లక్ష్మణచాంద/నిర్మల్‌టౌన్: నిర్మల్ నియోజకవర్గంలోని 65 మందికి మంజూరైన సీఎంఆర్ చెక్కులను మంత్రి ఐకేరెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం పంపిణీ చేశారు. బీఆర్ఎస్ లక్ష్మణచాంద మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కేశం రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

కుంటాల: ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టిందని ఎంపీపీ అప్కగజ్జారాం యాదవ్ పేర్కొన్నారు. దౌనెల్లి, ఓలా గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. సర్పంచ్ హైమద్, కనీస్‌ఫాతీమా, కోఆప్షన్ సభ్యుడు గౌస్, ఎంపీటీసీ కట్ట రవి, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ కన్వీనర్ ఖదీర్, కార్యదర్శులు సురేశ్, సుమన్ పాల్గొన్నారు.